## క్లుప్తంగా

### నియామకం


పెండ్యాల కృష్ణ

నర్సంపేట రూరల్ : ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నర్సంపేట మండలం కమ్మపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల కృష్ణ ముదిరాజ్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆసంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కొత్తగట్టు శ్రీనివాస్, పులి దేవేందర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా కృష్ణ మాట్లాడుతూ జాతి ఐక్యత అభివృద్ధికి పనిచేస్తానని, రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### బియ్యం అందజేత



చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన రామోజు సక్కుబాయి, పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన ఆమోద ఇటీవల మృతి చెందారు. కాగా బీఆర్‌ఎస్ మండల నాయకుడు కంది కృష్ణచైతన్య రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాలకు క్వింటా బియ్యం పంపిణీ చేసి, పరామర్శించారు. జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, ఎంపీటీసీ శ్రీను, మండల ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్, కందకట్ల సాంబయ్య, భాషా, అంకుస్, భరత్ ఉన్నారు.

### దోమల మందు పిచికారీ చేయించాలి

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలో దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ మోడెం ఎల్లాగౌడ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఖాళీ స్థలాల్లో, డ్రైయినేజీల్లో నీరు నిలిచి సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి సైడ్ కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారీ చేయించాలని కోరారు.

### సన్మానం



చెన్నారావుపేట : యువత దేశ సేవలో ముందుండాలని సర్పంచ్ తప్పెట రమేశ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన యువకుడు కడిదెల రాజు ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ ఉద్యోగానికి ఎంపిక కావడంతో ఆదివారం అభినందించి సన్మానించారు. దేశ రక్షణలో యువత ఆసక్తిని కనపబర్చాలని అన్నారు. కార్యక్రమంలో యువకుడి తల్లిదండ్రులు పద్మ, కట్టయ్య, శ్రీను, ఐలయ్య, రమేశ్, కుమార్, రాజు, రాజుకుమార్, బాబు, తదితరులు ఉన్నారు.

### పరామర్శ



రాయపర్తి : మండలంలోని శివరామపురం శివారు సుభాష్ తండాకు చెందిన బాదావత్ రమేశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ ఎన్నికల మండల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు ఆదివారం ఆయనను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండలంలోని పెర్కవేడు, జగన్నాథపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలతో గ్రామాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతంతో పాటు రాబోయే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, నాగపురి రాంబాబు, సర్పంచ్ చిన్నాల తారశ్రీరాజబాబు, ఎంపీటీసీ బండి అనూషరాజబాబు, బొమ్మెర వీరస్వామి, ఆకుల సమ్మయ్య, వెంకన్న, కృష్ణారావు, వెంకటచారి, సుధాకర్, కిరణ్, అప్జుద్‌పాషా పాల్గొన్నారు.

### నివాళి



నర్సంపేట రూరల్ : పట్టణంలోని మున్సిఫ్ కోర్టు ప్రభుత్వ న్యాయవాది గూళ్ల అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. కాగా ఆదివారం రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోపు జయపాల్‌రెడ్డి, నర్సంపేట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, గురాల రాఘవరెడ్డి, శివరాత్రి స్వామి, తాళ్లపెల్లి ప్రసాద్, న్యాయవాది గూళ్ల అశోక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# అరక అక్కర్లేదు!

- యాంత్రీకరణ వైపు అన్నదాత చూపు
- సబ్సిడీపై యంత్ర పరికరాలు
- దుక్కిటెద్దుల స్థానంలో పవర్ వీడర్లు


మిరపతోటలో అంతరకృషి చేస్తున్న కృష్ణారెడ్డి


పవర్ వీడర్లను ప్రదర్శిస్తున్న అధికారులు

దుగ్గొండి : నేటి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అన్నదాతలు తమ సాగులో మార్పులు చేస్తున్నారు.. అరక అక్కర్లేకుండానే లాభసాటి వ్యవసాయానికి అడుగులు వేస్తున్నారు. వేసవి దుక్కులు యంత్రాలలో పూర్తి చేస్తారు. విత్తనం వేయడం మొదలు అంతరకృషి అంతా దుక్కిటెద్దులతోనే చేస్తారు. కూలి ఖర్చు, దుక్కిటెద్ల కొనుగోలు, వాటిని పెంచడం భారంగా మారుతున్న తరుణంలో యంత్రాల వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పవర్ వీడర్లు వినియోగించుకొని సమయం, ఖర్చు, కష్టం నుంచి బయటపడుతున్నారు. కేవలం లీటరు పెట్రోల్ ఉంటే ఎకరం భూమిలో అంతరకృషి చేయొచ్చు. దీంతో అరక బాధ తప్పినట్లే.. సమయం కూడా ఆదా అవుతుంది. రైతే స్వయంగా పవర్ వీడర్లతో సాగు పని చేసుకొవచ్చు.

**అరక కన్నా.. యంత్రంతో ఖర్చు తక్కువ**

రెండు ఎడ్లు కొనుగోలు చేయాలంటే రైతుకు రూ.లక్ష నుంచి రూ.1.50లక్షలు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఒకరోజు అరకకు రూ.2 వేల నుంచి 3వేలు వెచ్చించాల్సి వస్తుంది. ఎకరాకు ఒకసారి అంతరకృషి చేయడానికి రూ. 2వేలు ఖర్చు వస్తుంది. అయినా సరే చేద్దాం అంటే ఎడ్ల కొరత ఉంది. ఇదే తరుణంలో పవర్ వీడర్‌తో ఎకరా భూమిని అంతర కృషి చేయాలంటే గంట నుంచి గంటన్నర సమయం పట్టడంతో పాటు 1లీటరు నుంచి 2లీటర్ల పెట్రోలు మాత్రమే ఖర్చవుతుంది.

**సబ్సిడీపై పవర్ వీడర్లు..**

వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ప్రభుత్వం వ్యవసాయ యంత్ర పరికరాలను 50శాతం సబ్సిడీపై అందిస్తుంది. కంపెనీలను బట్టి రూ.40 వేల నుంచి రూ.50 వేలు ఉన్న పవర్ వీడర్లు రూ.20 నుంచి రూ.25వేలకే రైతుకు అందుతున్నాయి. దీంతో రైతులు పెద్ద ఎత్తున పవర్ వీడర్లు కొనుగోలు చేస్తున్నారు. దుగ్గొండిలోనే నేటికి 500 వరకు పవర్ వీడర్లను రైతులు కొనుగోలు చేశారు. ఒక్కో గ్రామంలో 10 నుంచి 40 వరకు పవర్‌వీడర్‌లు వచ్చాయి. దీంతో రైతులు పవర్‌వీడర్‌ల సాయంతో పత్తి, మిరప పంటలలో అరక తోలుకుంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**చాలా సౌకర్యంగా ఉంది**

నాకు ఆరు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. పత్తి, మిర్చి వేశాను. పవర్ వీడర్లు సబ్సిడీపై వస్తుండటంతో రూ.25వేలు ఇచ్చి కొన్నా. పత్తి, మిరప తోటలో సొంతంగా అంతర కృషి చేసుకుంటున్న. ఎకరానికి పెట్రోల్ రూ.150–200 ఖర్చు అవుతుంది. వీడర్ చేతిలో ఉంటే ఎడ్లు అవసరమే ఉండదు. అరక మాదిరిగానే అన్నీ రకాల ఉప పరికరాలను వీడర్‌కు అమర్చుకోవచ్చు.

- చెన్నూరి కృష్ణారెడ్డి, రైతు, నాచినపల్లి

**దరఖాస్తు చేసుకోవాలి**

రైతులకు 50శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, పైపులు, మోటార్లు, టార్పలిన్ షీట్లు, మినీ ట్రాక్టర్లు, ట్రాక్టర్‌కు అమర్చుకునే పరికరాలను అందజేస్తున్నాం. కావాలనుకునే రైతులు మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి.

- చిలువేరు దయాకర్, ఏఓ, దుగ్గొండి

# వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

వర్ధన్నపేట : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా జీవించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, మున్సిపల్ కమిషనర్ జోనా అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కార్మికశాఖ సీఎస్‌సీ హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని ప్రతీ ఒక్కరికి వైద్యపరీక్షలు నిర్వహించారు. లేబర్ కార్డు ఉన్న వారందరికి ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని లేబర్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, కొండేటి అనిత సత్యం, మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, కో ఆప్షన్ సభ్యుడు మాశెట్టి సోమయ్య నాయకులు పూజారి రఘు, హన్మకొండ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం


కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న డీఎస్పీ నాయకులు

వర్ధన్నపేట : మహిళా రిజర్వేషన్ బిల్లు అగ్రకులాల మహిళలకు మాత్రమే వర్తించే విధంగా ఉందని ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) మండల అధ్యక్షుడు బర్ల నగేష్ అన్నారు. డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ పిలుపు మేరకు మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ వర్ధన్నపేట పట్టణంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఉప కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఒక వేళ కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే డీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రొడ్డ మురళి, తూల్ల హరీష్, వెంకటస్వామి, యాదగిరి, కల్యాణ్, రమేష్, రవి, హరీష్ పాల్గొన్నారు.

**బహుజనులకు పట్టం కట్టాలి**

ఆత్మకూరు : రానున్న ఎన్నికల్లో బహుజనులకు పట్టం కట్టాలని ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పూరెళ్ల రమేశ్ అన్నారు. ఆదివారం రమేశ్ చేపట్టిన పాదయాత్ర గూడెప్పాడ్‌కు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ జనాభా ఉన్న అగ్రవర్ణాలకు ఇక అధికారం కట్టబెట్టవద్దని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి రాజు, పాదయాత్ర ఇన్‌చార్జ్ రత్నాకర్, నాయకులు సిలువేరు రవి, మైదం రవి, కోడెపాక ప్రతాప్, మధు తదితరులు పాల్గొన్నారు.

# బోర్డును వెంటనే రద్దు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న మదన్‌కుమార్

నర్సంపేట : టీఎస్‌పీఎస్సీ బోర్డును వెంటనే రద్దు చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గుండాల మదన్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో ఆదివారం బుర్రి సాగర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బతుకులు మారుతాయని అనుకున్న నిరుద్యోగులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. అనేక ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకుంటే ఉద్యోగాలు రాకుండా నిరుద్యోగ యువత రోడ్లపైకి వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, ఒంటరి రాములు, తనుగుల శ్రీకాంత్, గుంటుగా వీరభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

**లీకేజీల ప్రభుత్వాన్ని గద్దె దింపాలి**

శాయంపేట : ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి నిత్యం పేపర్ లీకేజీలతో తెలంగాణలోని నిరుద్యోగుల జీవితాలను, భవిష్యత్‌ను నాశనం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దింపాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రూప్-1 పేపర్ ప్రిలిమ్స్ రద్దు కావడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. గ్రూప్స్ పరీక్షలను నిత్యం లీకేజీ చేస్తూ సీఎం కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం గ్రూప్స్ పరీక్షలు రాయాలని ఒక్క పూట తిని రాత్రి, పగలు కష్టపడి చదువుకుంటే కేసీఆర్ ప్రభుత్వం పేపర్ లీకేజీలు చేస్తూ వారి భవిష్యత్‌ను, జీవితాన్ని నాశనం చేస్తున్నాడని దుయ్యబట్టారు. గ్రూప్-1 పేపర్ రద్దుకు కేసీఆర్ ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ టీఎస్‌పీఎస్సీని వెంటనే ప్రక్షాళన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో నిరుద్యోగులంతా ఏకమై కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు.

## నేటి నుంచి 'సంరక్ష'లో ఉచిత గుండె వైద్యశిబిరం

కాశిబుగ్గ : వరంగల్‌లోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో సోమవారం నుంచి వారం రోజుల పాటు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.దిడ్డి శ్రవణ్‌కుమార్, మెడికల్ డైరెక్టర్ డా.అజిత్ మహమ్మద్ తెలిపారు. ఆదివారం ఆస్పత్రిలో శిబిరానికి సంబంధించిన వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీలను వైద్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆస్పత్రిలోని ఐదుగురు నిష్ణాతులైన గుండె వైద్యులచే ఈ శిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు శిబిరం కొనసాగుతుందని శిబిరంలో ఉచిత కన్సల్టేషన్, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. వీటితో పాటు టుడి ఎకో, లిపిడ్ ప్రొఫైల్, ఎస్ క్రియటిన్, హెచ్‌బీ పరీక్షలు అతి తక్కువ ధరలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో వైద్యులు శ్రావణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కృషి


చేప పిల్లలను వదులుతున్న సంపత్‌కుమార్

ఐనవోలు : మత్స్యకారుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ మునిగాల సంపత్ కుమార్ అన్నారు. ఆదివారం మత్స్యశాఖ ద్వారా పంపిణీ చేసిన 1.75లక్షల చేప పిల్లలను మండల కేంద్రంలోని ఊరచెరువులో సంపత్ కుమార్ వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్స్యకారులకు ద్విచక్ర వాహనాలను అందించామని, చేప పిల్లలను సైతం ఉచితంగా అందించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఫీల్డ్ ఆఫీసర్ మేఘన, మత్స్యకారులు చిట్ల విద్యాసాగర్, సంపత్, ఉపేందర్, నారాయణ, వెంకటస్వామి, కొమురమల్లు, రవి, శ్రీనివాస్, రమేశ్, పరమేష్, వార్డు సభ్యుడు సమ్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ తల్లిదండ్రులను గౌరవించాలి


వృద్ధులకు సన్మానం చేస్తున్న బాధ్యులు

చెన్నారావుపేట : సమాజంలోని ప్రతీ ఒక్కరు వృద్ధ తల్లిదండ్రులను గౌరవించాలని చెన్నారావుపేట పాస్టేట్ చైర్మన్ సహోదర్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో వృద్ధుల ఆదివారాన్ని పురస్కరించుకొని వృద్ధులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరికి వృద్ధాప్య దశ వస్తుందని, వారి ఆలోచనలు భావితరాలకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. వృద్ధులను గద్దింపక, ప్రేమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాస్టేట్ సెక్రటరి గోపు శ్రీనివాస్‌రెడ్డి, ట్రెజరర్ బండారి భిక్షపతి, అమ్మగారు స్వప్న, స్త్రీల మైత్రి సెక్రటరీ గాండ్ల మంజుల, ట్రెజరర్ ఆకుల సుభాషిణి, యూత్ సెక్రటరి గట్ల హనోక్, ట్రెజరర్ శంకేసి రంజిత్, కన్నం భాస్కర్, మర్రి రమేశ్, రవి, శోభన్, పంథా అనిల్, తదితరులు ఉన్నారు.

# అమరుల త్యాగాలు చిరస్మరణీయం

**జీజేపీ నాయకుడు విజయ్‌చందర్ రెడ్డి**

దామెర : దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా మేరి మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించి ప్రతీ ఇంటి నుంచి మట్టి సేకరించారు. అనంతరం హనుమాన్ దేవాలయంలో అమృత కలశానికి పూజ కార్యక్రమం, పంచప్రాణ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విజయ్‌చందర్ రెడ్డి మాట్లాడారు. ప్రాణత్యాగాలు చేసిన అమరుల కోసం దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ స్మృతివనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామం నుంచి సేకరించిన మట్టితో అమరులకు గౌరవ సూచకంగా స్మృతివనం నిర్మించుకోవడంలో ప్రతి భారతీయుడు భాగస్వామ్యం ఉంటుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ మాదారపు రతన్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల రాజ్‌కుమార్, గన్ను సతీష్, నాయకులు ఎక్కలదేవి రమేష్, రాజాలు, కన్నె కొము రయ్య, రమణారెడ్డి, వేల్పుల సుధాకర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

పర్వతగిరి : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ నేడు(సోమవారం) చేపట్టనున్నామని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఆర్ఎస్‌పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉద్యోగులు, అంబేద్కర్ వాదులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రైతులకు అందుబాటులో సొసైటీ సేవలు


సంగెం: గోదాం నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న చైర్మన్ తదితరులు

సంగెం : రైతులకు అందుబాటులో ఎరువులు, ఇతర సేవలు అందించేందుకు సొసైటీ గోదాం నిర్మిస్తున్నట్లు కాపులకనిపర్తి సొసైటీ చైర్మన్ దొమ్మాటి సంపత్‌గౌడ్ అన్నారు. మండలంలోని సోమ్లాతండా జీపీ రెండు గుంటల భూమి విరాళంగా ఇవ్వగా ఆదివారం గోదాం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమ్లా తండాతో పాటుగా చుట్టుపక్కల గ్రామాల రైతులకు గోదాం సౌకర్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ మంగ్యా నాయక్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్లు సోలగుడి భాస్కర్, కిషన్ నాయక్, నాయకులు గోపాల్, రఘు సీఈఓ రమణాచారి పాల్గొన్నారు.

**విజయవంతం చేయాలి**

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సహకార సంఘం 66వ వార్షిక సభను విజయవంతం చేయాలని సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. నేడు (సోమవారం) ఉదయం 11 గంటలకు సంఘం ఆవరణలో జరిగే సభకు సభ్యులు హాజరుకోవాలని కోరారు.

# భక్తిశ్రద్ధలతో గణపతికి పూజలు


చెన్నారావుపేట: గణపతికి పూజ చేస్తున్న భక్తులు


సంగెం: గణపతి వద్ద పూజలో పాల్గొన్న ఎంపీపీ కళావతి, ఎస్సై భరత్

జిల్లా వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆదివారం మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొని అన్నదానం ప్రారంభించారు.

- సాక్షి నెట్ వర్క్


నర్సంపేట పట్టణంలోని 11వ వార్డు శివనగర్‌లో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు


వర్ధన్నపేట: అన్నం వడ్డిస్తున్న మార్నేని


పర్వతగిరి: అన్నదానం చేస్తున్న కొండేటి శ్రీధర్


నర్సంపేట పట్టణంలోని పదో వార్డులో..


గీసుకొండ: ఎలుకుర్తిలో వినాయకుడికి హారతి ఇస్తున్న నిమ్స్ లైజనింగ్ అధికారి డాక్టర్ రమేశ్


పర్వతగిరి: జమాల్‌పురంలో..


దుగ్గొండి: గణపతి మండపం వద్ద అన్నదానం

# వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణ



నర్సంపేట : పట్టణంలోని సర్వాపురం పాకాల రోడ్డులో ఏర్పాటు చేసిన వడ్డెర ఓబన్న విగ్రహాన్ని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ఐలమల్లు ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాగెల్లి వెంకటనారాయణగౌడ్, గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, రమేశ్, శ్రీధర్‌రెడ్డి, దుశ్యంత్ రెడ్డి, శ్రీనివాస్, శివరాత్రి స్వామి, సంపంగి సాలయ్య, నగేష్, కొమురయ్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.